ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 2-5-2025 పేజీలు: 12

జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

**ప్రమాదంలో ఒకరు మృతి**

**పశువుల యజమానిపై కేసు నమోదు**

**సమాజంలో గాయపడిన పలురు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స**

8లో

ఇచ్చోడ మే 01 (విజన్ ఆంధ్ర) : ఇచ్చోడ మండలం కొకస్ మన్నూర్ జాతీయ రహదారి సమీపంలో రోడ్డుదం జరిగింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారిపై ఆవులు రోడ్డు దాటుతున్న క్రమంలో ఆవులను కాపాడేందుకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ బ్రేక్ వేయడంతో వెనుక నుండి వచ్చిన లారీ బస్సును ఢీకొట్టడంతో బస్సు డివైడర్ కు ఎక్కింది. ఢీ కొట్టిన లారీ జాతీయ రహదారి పక్కన బోల్తా పడింది. పక్కనే వెళ్తున్న ఆటోను ఆటో



# ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి

కొల్లాపూర్ మే 1 : (విజన్ ఆంధ్ర) ఈత సరదా అయినప్పటికీ ముగ్గురు చిన్నారుల ప్రాణాలు బలి తీసుకున్నది వార్త పూర్తి వివరాలకు వెళ్తే నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో గురువారం గ్రామ శివారులో గల చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. జరిగిన సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వేసవికాలంలో పాఠశాలలకు సెలవులు రావడం విద్యార్థులు సరదా కోసం సేద తీర్చుకోవడానికి పెద్ద కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ఆదరణ ధర్మారెడ్డి కుమారుడు ఆదేర్ల గణేష్ వయసు (13) ఏడవ తరగతి చదువుతున్నారు. అదేవిధంగా ఆదరణ ధర్మారెడ్డి కుమార్తె ఆదేర్ల రక్షిత వయసు (10) తో పాటు వనపర్తి జిల్లా పానగల్ మండలం జమ్మాపురం గ్రామానికి చెందిన బండారు సుధాకర్ గౌడ్ రెండో కుమారుడు శ్రావణ్ కుమార్ వయసు 7 సంవత్సరాలు రెండవ తరగతి పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నాడు గురువారం పెద్దకొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయం వెనుక గల ప్రాంతంలో ఉన్న చెరువు లో ఈత కు వెళ్లి ముగ్గురు చిన్నారులు కోపిగుంతలో బురదల చిక్కుకొని అక్కడికక్కడే మరణించగా, మరణించిన చిన్నారుల వెంట మరో నలుగురు విద్యార్థులు ఉన్నారు జరిగిన సంఘటనను కళ్లారా చూశారు. మృతి చెందిన ముగ్గురు విద్యార్థులతో పాటు బండారు వరుణ్. అంజక్. దయ శ్రీ. దీక్షిత అనే విద్యార్థులు నీటిలో దిగుతున్న మృతి చెందిన



విద్యార్థులను చూసి జరిగిన సంఘటనను వాళ్ల తల్లిదండ్రులకు చెప్పగా వెంటనే స్థానిక ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో మృతి చెందిన చిన్నారుల శవాలను బయటికి తీసి నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామ నిర్వహించారు. ఈ దుర్ఘటన దురదృష్టకరమని మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేయలేకపోవడం వేసవి సెలవులలో విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పకుండా చెరువుల కుంటలకు సరదా కోసం ఈతకు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకునే ప్రమాదం నెలకొన్న విషయం ప్రజలకు తెలిసిన పిల్లలపై మెగా పెట్టలేకపోతున్నారు, అయినా ఈ దురదృష్టకర సంఘటన అందరిని కలిసి వేస్తూ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కూకట్ పల్లి నల్ల చెరువుపట్టా భూముల్లో

# మట్టితోవకాలను నిలిపివేయాలి

**హైడ్రాకు రాష్ట్ర హైకోర్టు ఆదేశం.**

12లో



# కార్మికులకు మే డే శుభాకాంక్షలు

**లేబర్ కోడలు పట్ల కార్మిక లోకం అప్రమత్తంగా ఉండాలి. బి. రంగారావు**

7 లో

# ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు స్వీకరణ

6 లో

కేసులో ఉన్న ఎడ్లను అనధికారికంగా దుర్వినియోగం చేస్తే గోశాల యజమానులపై

# కఠిన చర్యలు

- ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్
- గుడిహత్నూర్ మండల పరిధిలోని కామధేను గోశాల యజమాని, నిర్వాహకుని పై కేసు నమోదు
- గోషాల యజమానులకు కోర్టు ఆధీనంలో, కేసులో ఉన్న ఎడ్లను
- జాగ్రత్తగా కాపాడాలి అని సూచన



9లో

త్యాగాల కొలిమిలో నుండి

# పుట్టిందే ఎర్రజెండా

- పోరాటాల ద్వారానే హక్కులు సాధించబడతాయి
- మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్
- మేడే సందర్భంగా భారీ బైక్ ర్యాలీ, జెండాల ఆవిష్కరణలు

4లో


## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..
- అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి..
- దెబ్బతిన్న పంటల నష్ట వివరాలను అధికారులు, కూలిపోయిన ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..
- చిన్నకోడెపాక గ్రామంలో జరిగిన మే డే వేడుకల్లో పాల్గొని
- జెండావిష్కరణ చేసిన ఎమ్మెల్యే..



7లో

# దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బొడ్డు నారాయణ కుటుంబం




నేలకొండపల్లి మే1(విజన్ ఆంధ్ర )ప్రతినిది : నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకుడు బొడ్డు నారాయణ కుటుంబం గురువారం ఖమ్మం లోని రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇన్చార్జ్ తుంభూరి దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొడ్డు నారాయణ కు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాసాగరం గ్రామంలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ పార్టీ నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మదర్ సాహెబ్. తుమ్మలపల్లి వెంకటనారాయణ. ఖమ్మం టెలికం డైరెక్టర్ షేక్ ఇమామ్ సాహెబ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దుంపల రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా మే డే



ముత్తారం,మే 02(విజన్ ఆంధ్ర) గురువారం ముత్తారం మండల కేంద్రంలో మేడే కార్యక్రమాన్ని కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు.గ్రామపంచాయతీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,హమాలీ కార్మికులు ముత్తారం చౌరస్తాలో జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గజ్జల రాజకుమార్,ఎనగందుల వెంకటేష్,కొంకటి రాయలింగు, హమాలి రౌతు రాజు,దేవునూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేలకొండపల్లి ఏ ఎం సి చైర్మన్ వెన్నపూసల

నేలకొండపల్లి మే 1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామానికి చెందిన మారగాని వీరబాబు-సుజాతల కుమారుడు గోపిక్రిష్ణ వెడ్స్ అనూష ల గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు హాజరై నూతన వదువరులనుఅక్షింతలువేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లని మల్లికార్జునరావు, పైనంపల్లి మాజీ ఎంపిటిసి మెంబర్ సిరికాయల లక్ష్మయ్య, మారగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# చికాగో కార్మికులస్ఫూర్తితో సమానపనికిసమాన వేతనంకై కార్మిక వర్గంపోరాడాలి

టి యు సి ఐ జిల్లాసహాయకార్యదర్శి పగిడికత్తుల రామదాస్.

నేలకొండపల్లి మండలంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 139వ,మేడే వేడుక

నేలకొండపల్లి మండలంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 139వ,మేడే వేడుకలు.నేలకొండపల్లిలో పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు,రామచంద్రపురం,లో దుద్దేల గురవయ్య, అప్పనర్సిపురంలో కర్లపూడి రమేష్ దారమళ్ళ శీను,,ముజ్జిగూడెం, కటకం రామదాసు,లు టి యు సి ఐ జండాలను ఎగరవేసినారు.

ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించుకుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ బహుళజాతి సంస్థల కి పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇన్ఫోసిస్,ఎల్ అండ్ టి, సంస్థలకు కార్మికుల శ్రమను అప్పనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేకుండా చేస్తున్నాడని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థలు అప్పనంగా అమ్ముకుంటూ దేశ సంపదను మోదీ అనుచరులకు దోచిపెడుతున్నాడని.ఇలాంటి సందర్భంలో అమెరికాలో చికాగో కార్మికుల పోరాటస్ఫూర్తితో సమాన పనికి సమాన వేతనం కై దేశంలో ఉన్న కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఆయన




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, జనార్ధన్ సింగ్, వెంకన్న, పిచ్చయ్య, మంగయ్య, సావేలు, శీను, కుటుంబరావు,నాగరాజు, సూర్యనాగేశ్వరరావు, జక్కయ్య, దేనయ్య, నరసింహారావు శ్రీను,రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఎగిరిన ఎర్ర ఎర్రని జెండా

### మే డేస్ఫూర్తితో ఉద్యమించాలి

### ఈనెల 20న భారత్ బంద్ జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి

నేలకొండపల్లి మే1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సిపిఐ(ఎం) మండల కమిటీ, వివిధ గ్రామ శాఖల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముజ్జు గూడెం, గువ్వలగూడెం, నేలకొండపల్లి, చెరువుమాదారం, రాజారంపేట తదితర గ్రామాలలో పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అరుణ పతాకాలను పార్టీ జిల్లా నాయకులు గుడువర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల శ్రమ దోపిడీ నుండి విముక్తి సాధించటం కోసం నాడు అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన విప్లవ పోరాటంలో వేలాదిమంది కార్మికుల నెత్తుటి తర్పణంతో ఎగిరినదే ఎర్రని జెండా అన్నారు. ఫలితంగా 12 గంటల వెట్టి చాకిరి నుండి విముక్తి పొంది ఎనిమిది గంటల పనిని సాధించామన్నారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించేందుకే మేడే ఉత్సవాలను ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. నాడు పోరాడి సాధించిన కార్మిక హక్కులు, చట్టాలను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ కార్మికుల పొట్టలు కొట్టేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. అనేక కార్మిక ఉద్యమాల ఫలితంగా సాధించిన 42 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా పని గంటలు పెరగడంతో కార్మికులంతా శ్రమదోపిడికి గురవుతూ వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. చాలీచాలని వేతనాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు



పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకునేందుకు సమ్మె హక్కు లేకుండా చేస్తున్న లేబర్ కోడులని కార్మికులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను తగ్గించిందని తెలంగాణకు ఆరు కోట్ల పని దినాలు మాత్రమే కేటాయించటం కార్మికుల పొట్ట కొట్టడమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కూలీ సంఘాలు, ఉమెన్స్ వర్కర్స్, స్కీం వర్కర్స్ భారత బందుకు పిలుపునిచ్చాయన్నారు. ఈ గ్రామీణ బందులో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మతకాల వెంకటయ్య మేస్త్రి, నాగార్జున మేస్త్రి, కంటపుల్లయ్య, పెరుమాళ్ళు, దండా సూర్య నారాయణ, మార్తి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, బొడ్డు మధు, దుగ్గి వెంకటేశ్వర్లు. బీ ప్రమీల, కె. జానకి, పి.నగేశ్వరావు, గుత్త లక్ష్మీనరసయ్య, భాజా బసవయ్య, కె.వి చారి, మల్లికార్జున, శేష బాబు, రావెళ్ల అజయ్, కట్టెకోల వెంకటేశ్వర్లు, కొరదల సీతారాములు, చింతలపాటి భాస్కర్, రావులపాటి దమయంతమ్మ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల కోసం ఆందోళనలు తప్పవు

ఇచ్చోడ మే 01 (విజన్ ఆంధ్ర) : కనీస వేతనాలు సాధించాలంటే ఆందోళనలు చేయక తప్పదని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. గురువారం ఇచ్చోడ మండల కేంద్రంతో పాటు గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో కలిసి వారు ప్రపంచ కార్మికుల 139వ దినోత్సవం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మేడే జెండాను ఎగరవేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

## గ్రామపంచాయతీలను సందర్శించిన డి ఎల్ పి ఓ



ముత్తారం,మే 02(విజన్ ఆంధ్ర) గురువారం ముత్తారం మండలంలోని సీతంపేట,కమ్మంపల్లి గ్రామంలో డి ఎల్ పి ఓ సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా గ్రామపంచాయతీ రికార్డులను,పారిశుద్ధ్య వనులను పరిశీలించి,గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించారు.ఎరువుల తయారీ షెడ్డులో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు.వైకుంఠధామం,నర్సరీని సందర్శించి
వాటరింగ్ సక్రమంగా చేయుట నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు.గ్రామపంచాయతీలో ఇంటిటింకి తిరిగి గ్రామపంచాయతీ యొక్కపారిశుద్ధ్య పనులను నిర్వహణ చెత్త సేకరణ పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బద్రు,మనోజ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జెండా ఆవిష్కరించిన బ్రహ్మయ్య



నేలకొండపల్లి మే1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారంనేలకొండపల్లి అగ్రికల్చర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ కార్మిక దినోత్సవ ( మే డే )సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అనుబంధం సంస్థ అయినా మహాత్మ పూలే అగ్రికల్చర్ మార్కెట్ కమిటి హమాలీ యూనియన్ జెండాను నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా పూలే అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ హమాలీ యూనియన్ అధ్యక్షుడు గద్దం గురవయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు,నెల్లూరు లీల ప్రసాద్, యూనియన్ కార్యదర్శి చింతల వెంకటేష్, మేకల బాబు, బండి రాజు, ఎల్లయ్య, కైలాసపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సి.కాఫీ ని అందజేసిన:ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ మే 1(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని తొత్తినోనిదొడ్డి గ్రామానికి చెందిన కాశమ్మ ఆపరేషన్ కొరకు 6,50,000 రూపాయల ఎల్ఓసి కాఫీని ఎమ్మెల్యే విజయుడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.



# ఘనంగా శ్రీ పరశురాముని జన్మదిన వేడుకలు



హైదరాబాద్, ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర) : బ్రాహ్మణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో యాప్రాల్‌లోని మల్లన్న ఆలయ ఆడిటోరియంలో శ్రీ పరశురామ జయంతి వేడుకలు ఓజా జీ అధ్యక్షతన జరిగాయి. బ్రాహ్మణ ఏక్తా సంఘ్ అధ్యక్షుడు పంకజ్ కుమార్ త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పోలీసు అధికారి(ఐపిఎస్) శ్రీరామ్ తివారీని పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష్మణ్ తివారీ ముఖ్య అతిథికి నిత్య కర్మ పూజ ప్రకాష్ పుస్తకాన్ని, పవిత్ర దారాన్ని బహూకరించి కృష్ణ దేవ్ చౌబే సంగీతంతో స్వాగతం పలికారు. అందరు గురువులకు, గొప్ప వ్యక్తులకు బట్టలు, నిత్య కర్మ పూజా ప్రకాష్ పుస్తకాన్ని ఇచ్చి సత్కరించారు. ఇతర విశిష్ట బ్రాహ్మణ సోదరులకు దుస్తులు ఇచ్చి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి, ఇతర ప్రముఖ బ్రాహ్మణులు పరశురాముడికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వక్తలు అవధేష్ మిశ్రా, వినోద్ ధర్ దూబే, విశాల్ భట్, టిఎన్.పాండే, రాజేశ్వర్ పాండే జీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్ విజయ్ చౌబే ముఖ్య అతిథికి పూలమాల వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దాదన్ తివారీ, రాజు పాండే, ఎల్ఎన్.చౌబే, ఎస్ఆర్.చౌబే, సంజయ్ పాండే, ధీరేంద్ర చౌబే, మోహన్ జీ పాఠక్, సంజయ్ కుమార్ పాండే, ఎస్.పి.పాండే, కేసరి పాండే, హైకోర్టు న్యాయవాది సుశీల్ పాండే, అఖిలేష్ పాండే, ఇతర బ్రాహ్మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమరేంద్ర పాఠక్, లక్ష్మణ్ తివారీ, దాదన్ తివారీ, మోహన్ జీ పాఠక్, రాజు పాండే పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు.....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్01(విజన్ ఆంధ్ర) : మేడే కార్మికుల త్యాగాలను, పోరాట చరిత్రను గుర్తుచేసే మహత్తర దినోత్సవం అని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె బషీర్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇది శ్రామికుల శబ్దానికి ఒక ప్రపంచవ్యాప్త ప్రతిధ్వని. 1886 మే 1న అమెరికాలో జరిగిన హేమార్కెట్ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి చరిత్రాత్మక మలుపు తీసుకొచ్చింది.శ్రమికులు 8 గంటల పని దినం కోసం తమ జీవితాలను పణంగా పెట్టారు. ఈ పోరాటమే నేటి ప్రపంచ కార్మికులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.ఈ తరహా త్యాగాల ఫలితంగా మనకు ఇవాళ చిన్నపాటి హక్కులు అందుబాటులో ఉన్నాయి.కానీ నేటి పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో అవినీతి, పుట్టిన పేదరికం, కాంట్రాక్టు విధానం, కార్మిక హక్కుల అవమానం, కార్పొరేటీకరణ వలన ఉపాధి లోపం, నిరుద్యోగం, న్యాయమైన వేతనాలపై అనిశ్చితి. ఇలాంటి సందర్భంలో మేడే మనందరికీ ఒక జ్ఞాపకం %-% శ్రమకు గౌరవం ఇవ్వాలనే, కార్మికులను కేవలం శక్తిగా కాకుండా ఒక మేధస్వరూపంగా గుర్తించాలనే భావనతో మన హక్కుల కోసం నిరంతరం పోరాడాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

### కేంద్ర ప్రభుత్వ కూలగణన నిర్ణయం బీసీల దశాబ్దాల పోరాటానికి లభించిన విజయం

### త్వరలో చేపట్టనున్న కులగణన చట్టబద్ధంగా పారదర్శకంగా శాస్త్రీయంగా సంపూర్ణంగా పటిష్టవంతంగా చేపట్టాలి- పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం



వేములవాడ మే 01 (విజన్ ఆంధ్ర) : దేశంలో జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కూలగణన కూడ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని పేర్కొంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు. త్వరలో దేశవ్యాప్తంగా జనగణనతో పాటుగా చేపట్టనున్న కులగణన సర్వే పారదర్శకంగా, సంపూర్ణంగా, పటిష్టవంతంగా,చట్టబద్ధంగా, శాస్త్రీయంగా జరుగాలని , రీ సర్వేలకు ఎలాంటి ఆస్కారం లేకుండా,విమర్శలకు తావు లేకుండా పకడ్బందీగా సర్వేను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

బీసీలు గత కొన్ని దశాబ్దాల పోరాటాల మూలంగానే కేంద్ర ప్రభుత్వం కూలగణన కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చెపట్టుటకు నిర్ణయం తీసుకున్నట్లుగా భావించుచుండే నని ,రాష్ట్రంలోని బీసీ సంఘాల జేఏసీతో పాటు పలు బీసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో స్వాగతిస్తున్నారని నరేందర్ అన్నారు.

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపట్టుటలో ఆలస్యం అయినప్పటికీ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ, త్వరగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టి బీసీ జనాభా ప్రాతిపదికపై స్థానిక సంస్థలలో చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా ఆమోదించి రాష్ట్రంలో త్వరగా కొత్త రిజర్వేషన్లతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలాగ కృషి చేయాలని, స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను విడుదల చేయాలని ప్రధానమంత్రిని నరేందర్ కోరారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప



అలంపూర్ మే 1(విజన్ ఆంధ్ర) అయిజ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఏక్లాస్ పురం గ్రామానికి చెందిన బోయ సోమన్నకి 60 వేల రూపాయలు, కుమ్మరి శాంతికుమార్ కి 60 వేల రూపాయలు చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ చెక్కులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏక్లాస్ పురం ఆంజనేయులు, బసవరాజు ,మద్దిలేటి, దేవరాజ్, మహేందర్, దేవేందర్, లక్ష్మన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీరబాబు కుటుంబాన్ని పరామర్శించిన దయాకర్ రెడ్డి



నేలకొండపల్లి మే1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : నేలకొండపల్లి మండలల పరిధిలోనికట్టుకాచారం గ్రామానికి చెందిన వీరబాబు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఆయన మృతి విషయం తెలుసుకున్న మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం వీర బాబుమృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.వీరబాబు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు. నేలకొండపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ఆరికట్ల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణం కొరకు 75 వేలు రూపాయల చెక్కును అందించిన

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి

గద్వాల మే 1(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలోనీ శివాలయం దేవాలయం నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ నిర్వాహకులు పులిపాటి వెంకటేష్, గోపాల్ తదితరులకు 75,000/- వేల రూపాయల చెక్కు



ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పులిపాటి వెంకటేష్ గోపాల్ తదితరులు బండ్ల రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక హక్కులకై పోరాడండి

వెంకటాపురం (నూగూరు)మే01 (విజన్ ఆంధ్ర) కార్మికులందరూ తమ హక్కులకై నిరంతర పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ ములుగు జిల్లా అధ్యక్షులు పోలం కొండయ్య మేస్త్రి కోరారు. కార్మిక దినోత్సవం మే డేని పురస్కరించుకొని గురువారం వెంకటాపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల కోసం మరింత మెరుగైన ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు సహజ మరణానికి గురైతే వారికి ఐదు లక్షలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షలు చెల్లించాలని అన్నారు. తమ సమస్యల పరిష్కార సాధన కోసం కార్మికులందరూ ఏకమై ఉద్యమించాలని కోరారు. మండల కేంద్రంలో కనకదుర్గ గుడి సెంటర్ నుంచి శివాలయం వరకు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) మండల కార్యదర్శి బుర్రి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు సకినాలకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, యనమల రాజు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ఆధ్వర్యంలో

# ప్రపంచకార్మికులదినోత్సవం

నేలకొండపల్లి మే 1(విజన్ ఆంధ్ర)ప్రతినిధి : 139వ మేడేసందర్భంగానేలకొండపల్లి మండలం ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లిలో జెండా ఆవిష్కరించారు.చికాకో నగరంలో 139 సంవత్సరాల క్రితం కార్మికులు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పనిగంటల తగ్గింపు కోసం పోరాడి అనేక మంది కార్మికులు అసువులు బాసారని.దాని ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న ఫలాలు అని అన్నారు.ఈ రోజు దేశంలో మోడీ ప్రభుత్వం కార్మికుల అనుకూల చట్టాలను రద్దు చేసి. కార్పోరేట్ కంపెనీలకు ఉపయోగపడే 4 చట్టాలను తీసుకోస్తుందని వాటికి వ్యతిరేకంగా మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.జరిగే పోరాటాలలో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమానికి మఖ్య అథిగా చిట్టా. సైదారెడ్డి..వీసం.శ్రీనివాసరావు. షేక్.మదార్ సాహెబ్. దేవరపల్లి భూపతి రెడ్డి. కొల్లేటి మస్తాన్ రావు. రామలింగా చారి. గంజి కుట్ల.స్వామి. రామకృష్ణ కందరబోయిన.నాగేశ్వరావు. షేక్.జానిమియా.మోలుగూరి.గోపయ్య. కే.వీరబాబు. కే రామారావు. సిహెచ్ .వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు



# త్యాగాల కొలిమిలో నుండి పుట్టిందే ఎర్రజెండా

- పోరాటాల ద్వారానే హక్కులు సాదించబడతాయి
- మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్
- మేడే సందర్భంగా భారీ బైక్ ర్యాలీ, జెండాల ఆవిష్కరణలు




జహీరాబాద్ ఏప్రిల్ మే 01 (విజన్ఆంధ్ర) : త్యాగాల కొలిమిలో నుండి ఎర్రజెండా పుట్టిందని, పోరాటం ద్వారానే హక్కులు సాధించబడతాయని, మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వీరం మల్లేష్ అన్నారు. మేడే సందర్భంగా మహీంద్రా పరిశ్రమ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్రామిక్ భవన్ వద్ద జెండా ఆవిష్కరించి ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామన్నారు. చికాగో నగరంలో 8గంటల పనిదినాల కోసం రక్తం చిందించి ప్రాణాలర్పించిన మహత్తర కార్మిక పోరాటం మేడేగా ప్రసిద్ధికెక్కిందన్నారు. అదే స్ఫూర్తితో కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకుందన్నారు. మోడీ అధికారం చేపట్టిన నుండి చరిత్రలో ఎన్నడూ లేనంత దౌర్భాగ్యకరమైన పరస్థితులను సృష్టించారు. అత్యంత హేయమైన పద్ధతులకు పాల్పడుతూ కార్మికుల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేస్తున్నారు అన్నారు. తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి శతాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెస్తుందని వీటితో పెద్ద ఎత్తున కార్మికులకు నష్టం కలిగించే అవకాశం ఉందని, మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యమిద్దమని అన్నారు. అంతకు ముందు వివిధ పరిశ్రమలు, మున్సిపల్ తదితర స్థలాల్లో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, వివిధ పరిశ్రమలు, రంగాల సీఐటీయూ నాయకులూ కనకరెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, నరేష్, బక్కన్న, యశోదమ్మ, చంటి, సంజీవ్, తదితరులున్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన పోచారం

బాన్స్వాడ (విజన్ ఆంధ్ర ), 01,మే, ఆర్ సి : బాన్సువాడ నియోజకవర్గ వర్ని మండల కేంద్రంలో గల సిసిడి ఫంక్షన్లో వర్ని. చందూర్. పోతంగల్ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 147 మందికి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు. పాల్గొన్న వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సురేష్ బాబా గారు. కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ గైక్వాడ్ హనుమంతు గారు. ఆయా మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు నాయకులు.

## లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో



ఇచ్చోడ మే 01 (విజన్ ఆంధ్ర) : ఇచ్చోడ మండలంలోని కేశవ్ పట్నం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో లక్ష్మణ్ గురువారం పరిశీలించారు. లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి వారి వివరాలను సేకరించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని, ఇందిరమ్మ కమిటీ వారు ప్రతిపాదించిన ఇంటి స్థలాలను కొలతలు తీశామన్నారు.

# వాటర్ సప్లై యూనియన్ వర్కర్స్ సేవలు మరువలేనివి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..



సూర్యాపేట మే 01:(విజన్ ఆంధ్ర) మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నిత్యం నీటి సరఫరా చేస్తున్న వాటర్ సప్లై వర్కర్స్ సిబ్బంది సేవలు మరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వేసవికాలంలో కూడ సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో నీటి కొరత రాకుండా సమన్వయం చేసుకుని, నీటి ట్యాంక్ లను నింపుతూ, ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది కి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలోని వాటర్ వర్క్స్ కార్యాలయం నందు జరిగిన మేడే వేడుకలలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఐటియుసి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెరకు వేణు, కార్యదర్శి గుండా నాగరాజు, కోశాధికారి పటాని శ్రీనివాస్, సయ్యద్ సమి, దుబాయ్ శ్రీను, సురేందర్ రాజు, సంగ్రబోయిన వెంకన్న, నిరంజన్ రెడ్డి, వేణు, అర్వపల్లి, నాగమణి, సోమమ్మ, ఝాన్సి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు



### వేములవాడలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం.. బీజేపీ శ్రేణుల సంబరాలు

వేములవాడ మే 01 (విజన్ ఆంధ్ర) వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కామన్ చౌరస్తా వద్ద కేంద్రప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే కులగణన జరిపే విధంగా తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, ఎరుగొక్కుల రమేష్, కార్యదర్శి కొలనూరి సంజీవ్ రెడ్డి, నాయకులు ముడికే రాములు,ముదం శ్రీనివాస్, పోచంపల్లి శ్రీకాంత్, బొల్లు తిరుపతి, గుగ్గిళ్ల చిన్న, రాగుల రామకృష్ణ, పేరంగిణి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు స్వీకరణ



ఇచ్చోడ మే 01 ( విజన్ ఆంధ్ర) : తెలంగాణ మహాత్మా జ్యోతీబాపూలే గురుకుల విద్యాలయ సొసైటీ పరిధిలోని జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇచ్చోడ మండలం నర్సాపూర్ ప్రిన్సిపాల్ రత్నపురం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ ఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైనా విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మే 12వ తేదీ వరకు సొసైటీ అధికారిక వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, ఇంతకు పూర్వం ఎంజేపీలో చదివిన పదో తరగతి విద్యార్థులు నేరుగా ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. మరిన్ని వివరాలకు వెబ్సైట్ mjptbcwreis. telangana.gov.in సందర్శించాలని లేదా కళాశాలకు వచ్చి సంప్రదించాలని సూచించారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు





అలంపూర్ మే 1(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం ఉప్పల గ్రామం లో పలు వివాహ వేడుకలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ వేలంపాటను వెంటనే రద్దు చేయాలి

## అయిజ మున్సిపల్ అధికారి కి వినతిపత్రం అందజేసిన చిరు వ్యాపారులు..ఆటో యూనియన్

అలంపూర్ మే 1(విజన్ ఆంధ్ర) అయిజ:ఏప్రిల్ 30:2025 బుధవారం ఐజ మున్సిపాలిటీలో తై బజార్ వేలంపాట జరగడం జరిగింది. ఇందులో పాల్గొన్నది ఎంతమందో తెలియదు ఇందులో కమిషనర్ కు గుత్తేదారులకు లో లోపల ఎలాంటి లోపాయికారు ఒప్పందం కుదిరిందో తెలియదు కానీ దీనివల్ల చిరు వ్యాపారస్తులు, ఆటో యూనియన్ వాళ్లు, కూరగాయలు అమ్ముకునే చిన్న కారు రైతులు చాలా ఇబ్బందులు పడతారు. మున్సిపాలిటీ పరిధిలో గత 15 సంవత్సరాల నుండి తై బజార్ నడుస్తున్న తై బజార్ గుత్తిదారుల అన్యాయాలకు అక్రమాలకు దౌర్జన్యాలకు భయపడుతున్న చిరు వ్యాపారులు, ఆటోలు, లారీలవారు, కూరగాయల అమ్ముకునేవారు అప్పటి 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి ని కలిసి తమ గోడి వినిపించడం జరిగింది. ఇది విన్న మాస్టర్ శేక్షావలి ఆచారి ఏఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ అన్న సూచనల మేరకు ఆయన ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ అప్పటి ప్రభుత్వాన్ని, అధికారులను ఎందగట్టి వ్యాపారులకు రైతులకు ఆటోల వారికి లారీల వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేసి గత ఐదు సంవత్సరాల నుండి తై బజారును రద్దు చేయించడం జరిగింది. ఇందుకు అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, రైతు సోదరులు, ప్రజలు




మద్దతిచ్చి సంతోషించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు టై బజార్ రద్దు చేయించి చిరు వ్యాపారుల ముఖంలో సంతోషాన్ని చూస్తున్న ప్రజలకు ఈరోజు తైబజార్ కు ఎలాంటి అనుమతులు లేకుండానే వేలం పాట పాడి 21 లక్షల 48 వేలకు టై బజారు అప్పగించడం జరిగింది.

ఇన్ని రోజులు సంతోషంగా ఉన్న చిరు వ్యాపారులు హఠాత్తుగా ఈ వింతను చూసి మళ్లీ రోడ్డున పడతామని మళ్లీ మా గోడును ఎవరికి వినిపించాలని ఆలోచిస్తు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి కి హైదరాబాదులో ఉన్న తనకు ఫోన్ ద్వారా చాలామంది రైతులు వ్యాపారస్తులు ఫోన్ చేసి తై బజార్ స్టార్ట్ అయిందని చెప్పగా సంపత్ కుమార్ తో మాట్లాడి కమిషనర్ కి మరియు జిల్లా కలెక్టర్ కి సంపత్ కుమార్ ఫోన్ చేసి ఈ నిన్న జరిగిన తైబజార్ వేలంపాటను రద్దు చేయాలని చెప్పడం జరిగింది. తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రాక్టర్ డ్రైవర్లు, చిరు వ్యాపారస్తులు వెళ్లి కమిషనర్ను కలిసి కమిషనర్ కు లెటర్ పూర్వకంగా తై బజార్ను రద్దు చేయవలసిందిగా విన్నవించడం జరిగింది.

ఇట్టి విషయం పై విజన్ ఆంధ్ర ప్రతినిధి చరవాణి ద్వార మున్సిపల్ కమిషనర్ ని సంప్రదించగా ఈ విషయం పై జిల్లా కలెక్టర్ అదేశాల అనుసారం నడుచుకుంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాండురంగరాజు, సాంబశివుడు, దేవ బండ లక్ష్మన్న, తెలుగు మీసాల వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారులు, ఆటో యూనియన్ దారులు పాల్గొనడం జరిగింది.

# కార్యాలయాన్నిలంచాల అడ్డగా మార్చిన మేడిపల్లి తహసీల్దార్...

## బదిలీ చేయాలని మేడ్చల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు

మేడిపల్లి,మే 01(విజన్ ఆంధ్ర) : మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని లంచాల అడ్డగా మార్చిన తహసీల్దార్ ను వెంటనే బదిలీ చేయాలని ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు డిమాండ్ చేశారు.గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ కార్యాలయంలో ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు.దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ జరుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ చైర్మన్ మాట్లాడుతూ మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయ పరిధిలో రెండు కార్పోరేషన్లలో 5 గ్రామాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భూములు కూడా అంతంత మాత్రంగానే ఉడటంతో రేషన్ కార్డుల జారీ, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు తప్ప పెద్దగా పనులు లేవన్నారు.మండల పరిధిలో ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్న దానిని భూకబ్జాదారులు దర్జాగా కబ్జాలు చేస్తుంటే వీరినుండి ఎలాంటి స్పందన ఉండదు. భూకబ్జాదారుల నుండి లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని అక్రమ కట్టడాలను చూసి చూడనట్లు వదిలేస్తున్నారని తెలిపారు. సామాన్య ప్రజలు,ప్రజా సంఘాలు ప్రభుత్వ భూములను కాపాడాలని కబ్జాలపై ఆధారాలతో రాతపూర్వకంగా ఎన్ని ఫిర్యాదులు చేసిన అన్నింటిని బుట్ట దాఖలు చేస్తున్నారన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో దొరకదు...ఫోన్ చేస్తే సమాధానం రాదు... ఎవరైనా గట్టిగా నిలదీస్తే మీరు ఏం చేస్తారో చేసుకోండని తన భర్త సచివాలయంలో ఉద్యోగి కావడంతో ఎవ్వరూ ఏమి చెయ్యలేరనే ధీమాతో ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోండని అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుందని పేర్కొన్నారు.తహసీల్దార్ కార్యాలయాన్ని లంచాల అడ్డగా మార్చిందన్నారు.పత్రికలలో, సోషల్ మీడియాలలో వార్తలు వచ్చిన ఆమె ఏమాత్రం పట్టించుకోక నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటున్నారు.తహసీల్దార్ పై జిల్లా కలెక్టర్,



ఆర్డిఓ కు అనేకమార్లు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా ఎలాంటి స్పందన లేదన్నారు.నిర్లక్ష్య వైఖరి చూపిస్తూ అక్రమార్కులకు కొమ్ముకాస్తు ప్రభుత్వ భూమిని దారాదత్తం చేస్తున్న ఆమెను తక్షణమే మేడిపల్లి నుండి బదిలీ చేయాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎల్ల శ్రీనివాస్ రెడ్డి,అధ్యక్షుడు అబ్రహం లింకన్,ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి,సభ్యులు కొండ ఐలయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ మే 01 (విజన్ ఆంధ్ర) వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండారి శ్రీహరి గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరక్టర్ హరిచరణ్ రావు,మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సీనియర్ నాయకులు బాబు, రవిచందర్ రావు, వెంకట్ రమణ, మెరుగు శ్రీనివాస్, ఎర్రం రవి, సందీప్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఎర్రం ముత్తయ్య, విష్ణుకిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# అచ్చంపేట పట్టణంలో ఘనంగా మేడే ఉత్సవాలు



అచ్చంపేట మే1( విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలో గురువారం అచ్చంపేట్ సబ్ డివిజన్1104 యూనియన్ సభ్యులు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా యూనియన్ ఎప్పుడు పోరాడుతుంది కార్మిక సమస్యలను పరిష్కరించడానికి ముందుండే యూనియన్ 1104 ఉంటుంది సబ్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ జెండా ఎగరవేయడం జరిగింది పాల్గొన్న సభ్యులు సబ్ డివిజన్ సెక్రెటరీ బాలకృష్ణయ్య స్వామి రాజు రఘునందన్ చందు సీతారాం మోహన్ దాస్ రఘుపతి తదితర సభ్యులు పాల్గొన్నారు

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

పాలకవీడు, మే 01( విజన్ ఆంధ్ర): గురువారం రోజున మేడే సందర్భంగా పాలకీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ ఆవరణలో మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు గొర్రె శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి జండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ

కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ( ఐ ఎన్ టి యు సి అనుబంధం) ఆధ్వర్యంలో నిర్వహించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలు జిల్లా అధ్యక్షుడు నాగన్న గౌడ్ ద్వారా, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికులందరికీ మే డే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ ఐఎన్టియుసి అధ్యక్షులు వి. హనుమ రాజు, ఉపాధ్యక్షులు జి చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తూరి రమణ, ఐ ఎన్ టి యు సి నాయకులు గద్దం సైదులు, తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి...

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్01(విజన్ ఆంధ్ర)లో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులంతా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిచ్చి కార్మికుల హక్కులు సాధించుకోవడానికి పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు కార్మికులకు పిలుపునిచ్చారు.కార్మికుల దినోత్సవం మే డే కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన యూనియన్ ల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగరేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో పనిగంటల పోరాటం తో మొదలైన ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి అనేక కార్మిక హక్కులను, చట్టాలను సాధించిందని, ఆ పోరాటంలో అమరులైన కార్మికుల త్యాగాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా నేడు మేడే ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులంతా



ఎర్రజెండా నాయకత్వంలో మేడే ఉత్సవాల్లో పాల్గొంటున్నారని, పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాస్తూ కార్మికులను ఇబ్బందుల గురి చేసేటటువంటి అనేక పార్టీలు కూడా మేడే ఉత్సవాలను నిర్వహిస్తూ కార్మికులను మోసం చేస్తున్నాయని, రంగురంగుల జెండాలు ఎన్ని ఉన్నా వాటి ఎజెండా మాత్రం ఒకటేనని అటువంటి వాటి పట్ల కార్మికులంతా జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించిందని, అన్నారు. వీటి ద్వారా కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతున్నారని, ఎన్ని గంటల పని విధానం బదులుగా 12 పని రాబోతుందని దీనిని కార్మికులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వారు అన్నారు. కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి కార్మిక సంఘాలన్నీ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్,వింజమూరు శివ, ముత్యాల కేశవులు, కొండేటి సామంత్, బొడ్డ లింగయ్య, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, కోదండ చరణ్ రాజు, చిత్రం శ్రీను, యాదయ్య, వాసు, కృష్ణ,నరసింహ, వెంకటమ్మ, దానిమ్మ, తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు మే డే శుభాకాంక్షలు

## లేబర్ కోడలు పట్ల కార్మిక లోకం అప్రమత్తంగా ఉండాలి. బి. రంగారావు




గద్వాల మే 1(విజన్ ఆంధ్ర) గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో మేడే సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించారు. గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు ఎల్ఐసి ప్రధాన కార్యదర్శి బి రంగారావు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మే డే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకిక తత్వం స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు పని హక్కు సమిష్టి తత్వం నీరుగారుస్తున్నది, కార్మిక వర్గంలో చీలుకలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్పిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వాలు ఆనాడు 1986 మే 1 నుండి 4వ తారీఖు వరకు చికాగో నగరాన ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరితీతలతో ఎరుపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటాలు తీవ్రం చేసిందని అన్నారు. ఎనిమిది గంటల పని దినం సాధించుకున్నదని తెలిపారు. పని గంటలు తగ్గింపు కోసం చేసే పోరాటం నిజమైన వర్గ పోరాటం అని ఆనాడు కారల్ మార్క్స్ నొక్కి చెప్పారు. అందుకే పెట్టుబడి దారి వర్గం ఆనాటి నుండి ఈనాటి వరకు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకొని దోచుకుని లాభాలు గడించాలని ఆశపడుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వారానికి ఐదు రోజులు పని గంటలు. రోజుకు 7 గంటల పని అమలులో ఉంది. దీనికి భిన్నంగా మన దేశంలో 12 గంటల పని దినం ఉండాలని డిమాండ్ ముందుకు తెస్తున్నారు. కాబట్టి కార్మిక లోకమంతా ఏకం కావాలని కోరుచున్నాను.

బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ మాట్లాడుతూ ఎంతో మంది రక్తం చిందిస్తే గాని ఈరోజు ఈ మేడే జరుపుకుంటున్నాం అని తెలియజేశారు

ఇట్టి కార్యక్రమంలో సూరజ్. రాఘవేంద్ర, శివశంకర్, కృష్ణ, చైతన్య, సుదర్శన్ శెట్టి పాల్గొన్నారు.

## రుణమాఫీ, రైతు భరోసా రాలేదని దేవుడు మీద ఒట్టేసిన గ్రామస్తులు



ఇచ్చోడ మే 01 (విజన్ ఆంధ్ర) : ఇచ్చోడ మండలం ముఖ్రా కే గ్రామస్తులు తమకు రైతు భరోసా, రుణమాఫీ రాలేదని దేవుడు మీద ఒట్టు వేసి నిరాశన తెలిపారు. ఎన్నికల హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీల తులం బంగారం, 4000 పెన్షన్, అనేక హామీలను గ్రామానికి సంపూర్ణంగా నెరవేర్చకపోవడంతో ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పికాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ రైతులకు మోసం చేసిందని గ్రామస్తులు గ్రామంలో ఉన్న శివాలయం ఆలయంలో ఒట్టులు వేసుకుని ప్రమాణం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చెయ్యాలి. ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇవ్వాలని గ్రామ రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల సంస్థ

### కాంట్రాక్టు పద్ధతిన మేనేజర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ: జిల్లా కలెక్టర్



గద్వాల మే 1(విజన్ ఆంధ్ర) కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ , చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఇతర వివరాలకు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8688921546 ను సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలి

**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..**

**అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి..**

**దెబ్బతిన్న పంటల నష్ట వివరాలను అధికారులు, కూలిపోయిన ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..**

**చిన్నకోడెపాక గ్రామంలో జరిగిన మే డే వేడుకల్లో పాల్గొని జెండావిష్కరణ చేసిన ఎమ్మెల్యే..**

రేగొండ మే 1 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని గురువారం భాగిర్దిపేట, దుంపిళ్లపల్లి, గూడెపల్లి, కాకర్లపల్లి, పొనగండ్ల, పోచంపల్లి, రంగయ్యపల్లి, రేపాకపల్లి, రేపాక, కనిపర్తి, రాయపల్లి, చెన్నాపూర్, చిన్నకోడెపాక, రాజక్కపల్లి, కొత్తపల్లిగోరి, సుల్తాన్పూర్, తిరుమలగిరి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. అనంతరం చిన్నకోడెపాక గ్రామంలో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవం(మే డే)లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.

లిఅకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలిలి

అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు చెన్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.... డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, మాయిచర్స్, టార్పాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు




అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు తక్షణ సహాయ సహకారాలు అవసరమని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ నుండి వచ్చే సూచనలు, సలహాలు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలని, తద్వారా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంటల నష్ట వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కొరకు సిఫారసు చేసేందుకు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో నష్టపోయిన కుటుంబాల వివరాలు, పంట నష్టం వివరాలను సమగ్రంగా పంపించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో కలిసి రామన్నగూడెం క్రాస్ రోడ్డు లో అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి తోటను పరిశీలించారు. అనంతరం గూడేపల్లి, తిరుమలగిరి గ్రామాలల్లో ఈదురుగాలులతో ఇంటి పైకప్పు దెబ్బతినగా, ఆ ఇంటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ఇవ్వాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య జి కిష్టయ్య మేకల బిక్షపతి ముడతనపల్లి శంకరయ్య బండారి దేవేందర్ భూపాల్ పల్లి సివిల్ సప్లై మేనేజర్ రాములు సివిల్ సప్లై ఆఫీసర్ భాస్కర్ల రాజ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## నిర్మల్ పట్టణంలో గత 7 సం. లుగా అంబలి పంపిణీ చేస్తున్న పాకాల రాంచందర్




నిర్మల్, మే 2. (విజన్ ఆంధ్ర) : నిర్మల్ పట్టణంలో ప్రజలకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రతీ వేసవిలో గత 7 సం. లుగా పాకాల ఫౌండేషన్ పేరుతో శ్రీ పాకాల రాంచందర్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయం. చాలామంది ఒకే ఏడాది నిర్వహించడం మానుకోవడం చేస్తుంటారు కానీ పాకాల ఫౌండేషన్ పేరుతో గత 7 సం. లుగా అలుపెరుగకుండా కొనసాగడం చాలా సంతోషించే విషయం. ఇక్కడ పట్టణంలో ప్రధాన రహదారికి ప్రక్కనే ఈ పంపిణీ కొనసాగడంతో జిల్లా ప్రజలేగాక ఇతర జిల్లాల ప్రజల సైతం ఈ అంబలి సేవిస్తుంటారు అంబలితో పాటు ఉచిత మంచినీరు కూడా అందివ్వడం సేవా గుణానికి నిదర్శనం.

## సర్పంచ్, కార్యదర్శి చేసిన పనికి ప్రేమికులు ఫిదా



ఇచ్చోడ (సిరికొండ) మే 01 (విజన్ ఆంధ్ర) : సిరికొండ మండలం రిమ్మ రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి పచ్చదనంతో పాటు ఎర్రటి పూలతో కనువిందుచేస్తున్నాయి. గత తెలంగాణ ప్రభుత్వం హరితహారంలో భాగంగా అప్పటి సర్పంచ్ పేందూర్ అనిల్, కార్యదర్శి అరుణ్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు నీడతో పాటు పూలు పూసి చూపరులను అకట్టుకుంటున్నాయి. వేసవిలో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు, ప్రయాణికులు చెట్ల కింద సేద తీరుతున్నారు.

## జిన్నారం పెద్దగోని విశ్వజ మొదటి నెల ఆదాయం షిరిడి సాయిబాబ దేవాలయ నిర్మాణానికి విరాళం



శివంపేట మే 01(విజన్ ఆంధ్ర) శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ విశ్వ మందిరం గుంటూరు పీఠాధిపతుల ఆశీస్సులతో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనము శ్రీ షిరిడి సాయిబాబా పంచవటి సహిత దేవాలయ నిర్మాణానికి స హృదయంతో ఎందరో భక్తులు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందిస్తున్నారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, హై కోర్ట్ సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మనవరాలు చిరంజీవి విశ్వజ శ్రీ జిన్నారం పెద్దగొని శ్రీనివాస్ గౌడ్ మరియు శ్రీమతి స్వరాజ్యలక్ష్మి కుమార్తె బివిఆర్ఐటి నుండి ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని గత నెలలో అమెజాన్ గ్రూప్ కంపెనీలో చేరి తన మొట్టమొదటి నెల ఆదాయం నుండి పదివేల రూపాయలను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ కు అందజేశారు . చిరంజీవి విశ్వజ ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆ దత్తాత్రేయమా స్వామి ఆశీస్సులు సదా వర్షించాలని ప్రార్థిస్తూ చిరంజీవి విశ్వజను ఆశీర్వదిస్తూ అభినందిస్తున్నాను. శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరూ చిరంజీవి విశ్వజకు హార్దిక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదాం...

### సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

సూర్యాపేట మే 01:(విజన్ ఆంధ్ర) మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం139వ మే డే సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్ ముందు మాస్ లైన్ పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మేడే జెండాను టియుసిఐ జిల్లా నాయకులు ఎస్కే.సయ్యద్,అదేవిధంగా సిపి నగర్ లో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,సుందరయ్య నగర్ లో ఆ ఏరియా కార్యదర్శి శేషగిరి మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం తేవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. మోడీ తీసుకొచ్చే లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు,కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేంతవరకు,అసంఘటిత రంగ కార్మికులను రెగ్యులరైజ్ చేసే వరకు, 9000 పిఎఫ్ ఇచ్చేంతవరకు నిరంతరం కార్మికుల పక్షాన మాస్ లైన్ పార్టీ మరియు టియుసిఐ కార్మిక సంఘం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, టియుసీఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, పిడమర్తి లింగయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా నాయకులు వీరబాబు, ఐతరాజు వెంకన్న, కట్ట రమేష్, వాజిద్,చిరంజీవి,సంతోషి మాత, రేణుక, చిట్టి, శ్రీరామ్, పరమేశ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


## గట్టు కేజీబీవీ జూనియర్ కళాశాల లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం



### కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపిలత

గద్వాల మే 1(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి గ్రూపులలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపిలత తెలియజేశారు. తెలుగు మీడియంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 40సీట్లు, బైపిసి గ్రూపులో 40సీట్లు కలవు. 10వ తరగతి పాసైన బాలికలు మాత్రమే అర్హులు. దరఖాస్తు నింపిన ఫారం కళాశాల దగ్గరే ఇవ్వాలని, దరఖాస్తుతో పాటు 10వ తరగతి ఒరిజినల్ మెమో,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,ఆధార్,బోనఫైడ్, కుల మరియు ఆదాయ ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జతపరచవలసిందిగా సూచిస్తూ,సూచించిన డాక్యుమెంట్స్ జతపరచనిచో దరఖాస్తు తిరస్కరించబడునని ప్రిన్సిపాల్ తెలియజేశారు. మరిన్ని వివరాలకై సంప్రదించాల్సిన నెంబరు 8008530209.

## పన్ను రాయితీ సద్వినియోగం చేసుకోండి



చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పించినట్లు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 7వ తేదీ వరకు పొడిగించిన పన్ను రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ గడువును ఈనెల 3వ తేదీ వరకు పొడిగించిందని, ప్లాట్ల యజమానులు ప్రభుత్వం పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం




టీవీఎస్ %ఇశ్రీ% ను ఈ కొట్టడంతో ఆటోలో ఉన్న 10 మంది నుంచి ఇద్దరికీ గాయాలు కాగా, బస్సులో ప్రయాణిస్తున్న మేకల భీమక్క తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్ తో రిమ్స్ ఆస్పత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భీమక్క (65) మృతి చెందారు. ఇందులో 4 ఆవులు మృతి చెందాయి. ఈ ప్రమాదానికి కారణం



...జమానిపై కేసు నమోదు చేసి ...సిఐ భీమేష్, ఎస్సై తిరుపతి తెలిపిరు. ...కి వదిలి ప్రమాదలకు కారణమైన ...నులపై కేసు చేసి చట్టపరమైన కఠిన ...మని తెలిపారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు స్వీకరణ

-ఎం. జే.పి.ప్రిన్సిపల్ నారాయణ


S.vignesh 566/600


Manikanta 558/600


Anjukumar 558/600

ఇచ్చోడ, మే 01, (విజన్ ఆంధ్ర ) తెలంగాణ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ సొసైటీ పరిధిలోని జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లుగు మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం బాలుర సర్నాపూర్ఏ ఇచ్చోడ ప్రిన్సిపల్ ఆర్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల జూనియర్ కళాశాలలు ఉన్న కోర్సులు ఎం.పీ.సీ,బై.పి.సి, హెచ్. ఈ. సి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైనా విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మే 12వ తేదీ వరకు సొసైటీ అధికారిక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, లి(ముఖ్య సూచిక )లి ఇంతకు పూర్వం ఎం జె పి లో చదివిన పదవ తరగతి విద్యార్థులు నేరుగా ఆప్లైన్లో అప్లై చేసుకునే వెసులుబాటు కలదు మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ mjptbcwreis.telangana.gov.in %సందర్శించాలి లేదంటే కళాశాలకు వచ్చి సంప్రదించగలరునీ తెలిపారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. వెలువడిన పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన మా ఆణిముత్యాలు ఎస్ విగ్నేష్, 566/600, మణికంఠ రెడ్డి, 558/600, అంజు కుమార్లు 558/600 స్కూల్ టాపర్ లుగా నిలుచారని ప్రిన్సిపల్ రత్నపురం నారాయణ ఒక ప్రకటన తెలిపారు

# మే డే స్ఫూర్తిని కాలరాస్తున్న ప్రభుత్వాలు



## సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో సిపిఎం జిల్లా కార్యాలయం లో మే డే ఘనంగా నిర్వహించి...మే డే స్ఫూర్తినీ నేటి పాలకులు కాలరాస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ విమర్శించారు . 139 ఏండ్ల కిందట కొట్లాడి సాధించుకున్న 8 గం"ల పనిదినాన్ని కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం 12 గం"లకు పెంచిందన్నారు . సంఘం పెట్టుకునే హక్కును ,సమ్మె చేసే హక్కును కాలరాస్తున్నదని మండిపడ్డారు . సంఘ నాయకులు కార్మికులు పోరాడ కుండా అణిచి వేయడానికి క్రిమినల్ చట్టాలను తెచ్చారన్నారు . పోరాటాలు చేస్తున్న వారిపై హత్యానేరాలు మోపుతూ అనగా తొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. 42 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా మర్చి కార్మికులను యజమానుల కట్టుబానిసలుగా చేసిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెచ్చి పెడుతూ కార్మికులను,పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నది అని ఎద్దేవా చేశారు. దేశంలో సంపద కొంత మంది దగ్గర పోగుబడుతుంది .ఎక్కువ మంది నిరుపేదలుగా మరుయున్నారు పెట్టి బడి దారి వ్యవస్థలో ఆర్థిక అంతరాలు పెరిగి పోతున్నాయి .ఆఖలి ,దరిద్రం ,నిరుద్యోగం పెరిగిపోతున్నది అన్నారు .కారల్ మార్క్స్ చెప్పినట్టు పెట్టుబడి దారి వ్యవస్థ అసమానతలతో కూడుకునదని ఈ వ్యవస్థకు ప్రత్యామ్నాయ వ్యవస్థ సోషలిజమే అని అన్నారు . సమసమాజ స్థాపన కోసం కార్మిక వర్గం పోరాడాలని ,తమకోసం పని చేసే కమ్యూనిస్టులను గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ , జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .మంజుల , ఎన్ .స్వామి నాయకులు లంక జమున ,కోవే శకుంతల , విజయ , అగ్గిమల్ల స్వామి , కె ఆశన్న గంగారాం ,గంగా సాగర్ తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి



ఇచ్చోడ (సిరికొండ) మే 01 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో బాగా చదువుకోవాలని సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హిమం అన్నారు. పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మేస్రం నగేష్ అనే విద్యార్థికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆర్టీసీ యునియన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో 138వ మే" డే "కార్మిక పండుగ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక ఆర్టీసీ డిపోలో యస్.డబ్ల్యు.యఫ్ యూనియన్ నాయకులు యం.నారాయణ ఆధ్వర్యంలో మేడే పండగను ఆర్టీసీ కార్మికులు ఘనంగా నిర్వహించారు... ఎం నారాయణ జెండా ఆవిష్కరించారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శిమిట్టపెల్లి భీమ్ రావ్, 139 మే 'డే' ప్రాధాన్యతను వివరించారు. ఆర్టీసీ లో 8గం,,పని దినాలు లేవని రాజ్యంగ నుంచి సంక్రమించిన స్వేచ్ఛా, స్వాతంత్రం,కార్మికునికీసంఘం పెట్టుకొనిమాట్లాడే హక్కే లేకుండా పోయిందన్నారు. నాడు కార్మిక నాయకుల అమరత్వంతో సాధించుకున్నకార్మిక హక్కులను,చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుదించి యాజమాన్యాలకు అనుకూలంగా మార్చింద న్నారు. వాటిని రక్షించుకోవటానికీ మరో పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఇందులోపాల్గోన్నవారు జిల్లా అధ్యక్షులు యన్. భీమ్ రావ్ డిపో అధ్యక్ష ,కార్యదర్శులు అశోక్,యం. ఆశన్న,డి. రమేష్,పోచ్చన్న,దత్తు,నారాయణ, సురేష్ మొ,,లగు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# మామడ మండలం పొన్కల్ గ్రామంలో పురాతన ఆలయ కోనేరు వెలికితీత

నిర్మల్, మే 2.( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా మామడ. మండలం పొన్కల్ గ్రామంలో గత 19 ఏళ్ల క్రితం మూసివేసిన పురాతన వెంకటేశ్వర ఆలయ కోనేరును గ్రామస్తులు అత్యంత జాగ్రత్తగా వెలికితీస్తున్నారు. ఈ పురాతన ఆలయ కోనేరు గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా మొరం నింపుతూ రావడంతో కోనేరు లోతులోకి వెళ్లిపోయింది దీంతో కోనేరును మూసివేశారు ప్రస్తుతం ఆలయ పరిసరాల్లో కొబెరు లేకపోవడం పురాతన వెంకటేశ్వరాలయానికి శుభసూచకంగా లేకపోవడంతో మళ్లీ కోనేరును వెలికితీసిఆలయానికి పూర్వ వైభవం తెచ్చేందుకు గ్రామస్తులు కృషి చేస్తున్నారు .

# క్షతగాత్రులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 01, (విజన్ ఆంధ్ర). ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని కోకస్ మన్నూర్ బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలి అని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా క్షతగాత్రులను ధైర్యంగా ఉండండి మీకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను అని ధైర్యం చెప్పారు వీరితో పాటు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మరియు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కేసులో ఉన్న ఎడ్లను అనధికారికంగా దుర్వినియోగం చేస్తే గోశాల యజమానులపై

# కఠిన చర్యలు

- ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్
-గుడిహత్నూర్ మండల పరిధిలోని కామధేను గోశాల యజమాని, నిర్వాహకుని పై కేసు నమోదు
-గోషాల యజమానులకు కోర్టు ఆధీనంలో, కేసులో ఉన్న ఎడ్లను జాగ్రత్తగా కాపాడాలి అని సూచన

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 01, (విజన్ ఆంధ్ర) క్రైమ్ నెంబర్ 51 /25 చెందిన కేసులో 15 ఎడ్లను ఆదిలాబాద్ జిల్లా గుడి హత్నూర్ మండల పరిధిలో గల కామదేను గోశాలకు పంపగా, కామదేను గోశాల గోశాల యజమాని ఆర్యన్, నిర్వాహకుడు రాజు అందులోని 11 ఎడ్లను ఇతరులకు అనధికారికంగా, దుర్వినియోగం చేసి ఇవ్వడం జరిగిందని... ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ తెలిపారు. ఈ విషయంపై గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ నందు సుమోటో గా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. %ూ%1 ఆర్యన్ మరియు %ూ%2 రాజు పై క్రైమ్ నెంబర్ 80/25 తో అండర్ సెక్షన్ 316(3), 314 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గోశాల యజమానులకు పలు సూచనలు చేస్తూ కోర్టు ద్వారా కానీ, కేసు నమోదు ద్వారా గోశాలలో తాత్కాలికంగా ఉంచిన ఎడ్లను అమ్మడం గానీ, ఇతర రైతులకు కిరాయికి గాని ఇవ్వడం చేయరాదని, వాటిని దుర్వినియోగం చేసుకోకుండా ఉండాలని సూచించారు. దుర్వినియోగం చేసిన, ఇతర చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# పది ఫలితాల్లో మైనారిటీ విద్యార్థుల విజయ దుందుభి



1) ABDUL SOFIYAN 527 / 600 (2) MD. NIYAZUDDIN 510 / 600 (3) SHAIK NIHAL 503 / 600 (4) S. SHIVAMANI 500 / 600

ఇచ్చోడ, మే 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించింది. వరుసగా ఐదవ సారి 100% ఉత్తీర్ణత సాధించి అందరి మన్ననలను పొందుతుంది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ యూనిస్ సలీం మాట్లాడుతూ.... తమ పాఠశాల గత ఐదు సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణతను సాధిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు అబ్దుల్ సుఫియాన్ 600 మార్కులకు గాను 527, మహమ్మద్ నీయాజుద్దీన్ 600 కు గాను 510, ఎస్ కే. నిహాల్ 600 కు గాను 503, ఎస్. శివమణి 600 కు గాను 500 మార్కులు సాధించి అబ్బురపరిచారన్నారు. అట్టి విద్యార్థులను , గత కొన్నేళ్లుగా వరుస విజయాలను అందజేస్తున్న ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల కుగ్రామాలు, తండాలకు చెందిన గిరిజన విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు రెసిడెన్షియలను నెలకొల్పి చేయూతను అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికులు లేని అభివృద్ధి శూన్యం

## దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మే 1(విజన్ ఆంధ్ర): "మేడే" దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని ఆల్కలీ మెటల్స్ యూనిట్-2 నందు బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, బిఆర్ఎస్ కార్మిక విభాగం సలహాదారులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని, కార్మికులు లేని అభివృద్ధి శూన్యమని అన్నారు. అనంతరం కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిక్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, కార్మికులు వేణు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ నియోజకవర్గ కార్మిక,కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు

**మిర్యాలగూడ నియోజకవర్గ కార్మిక,కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు**

**బి ఆర్ ఎస్ పార్టీ,ఆధ్వర్యంలో మేడే వేడుకల నిర్వహణ**

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

మిర్యాలగూడ మే 1 విజన్ ఆంధ్ర మిర్యాలగూడ పట్టణము హానుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర గల రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్, మినీ డిసిఎం డ్రైవర్స్,ఓనర్స్ అసోసియేషన్ జెండాల ఆవిష్కరణల కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ముఖ్య అతిదిగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గబి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని కార్మిక జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జోహార్ కార్మికులారా దేశాన్ని నడిపించే శ్రామికులారా గుండెల్లో ఘర్షణలు గునపంలా గుచ్చుతున్న పిడికిలి బిగించి. మీ హక్కులను గెలిచిన ఓ కార్మికుడా కష్టంలో వెలుగు నింపి ఒక పూట అన్నం తో హర్షించే కర్శకుడా అందుకో మా వందనాలు మీ ప్రతిభే మా ప్రగతికి సంకేతాలు నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్న మిర్యాలగూడ నియోజకవర్గ కార్మిక, కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్న అన్నారు.కార్యక్రమములో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,యడవెల్లి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి,ఎండి. మాక్దూమ్ పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్,పిసికే ప్రసాద్,కార్మిక విభాగం నాయకులు దుండిగాల అంజయ్య, అయిల వెంకన్న,పట్టేం శ్రీనివాస రావు,అంగోతు హాతీరాం నాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్,పునాటి లక్ష్మీనారాయణ,పేరాల కృపాకర్ రావు, ఎండి. షోయబ్,పెండ్యాల పద్మ, తిరుపతయ్య గౌడ్,ధనావత్ ప్రకాష్ నాయక్,అసిఫ్,మాచర్ల అంజయ్య,అంజన్ రాజు,వేగ్య



శ్రీను,గయాస్,రామవతారం, ఖాజా,బీమ్లు నాయక్,చిమట మల్లయ్య యాదవ్, బాబా,సాయి,ఫయాజ్,గంగుల బిక్షం,పట్టాభి,యాదగిరి, చలికంటి యాదగిరి, మాలవత్ రవీందర్ నాయక్,జానకి రెడ్డి, గురకులాల అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వా0కుడోతు సురేష్ నాయక్,ధనమ్మ,ఉమా, నాంపల్లి యేసు తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 1 (విజన్ ఆంధ్ర): మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వసుధ ఫార్మా, ఆంధ్ర పాలిమర్స్ పరిశ్రమలలో నిర్వహించిన వేడుకలకు కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక విభాగం జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయని, కార్మికుల ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు. బిఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్...బిలి

ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు నిర్వహించిన వేడుకల్లో యూనియన్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు డి.అశోక్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసంజిత్ మండల్, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ పాల్గొని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. వసుధ ఫార్మా యూనిట్ -1 లో...బిలి

వసుధ ఫార్మా యూనిట్ -1 లో నిర్వహించిన మే వేడుకల్లో కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్, ట్రెజరర్ సత్యనారాయణ రాజులు పాల్గొని ముఖ్య అతిథులను సత్కరించారు.

ఆంధ్ర పాలిమర్స్ లో...



ఆంధ్రా పాలిమర్స్ నందు నిర్వహించిన మే వేడుకల్లో యూనియన్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై యూనియన్ కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి డి.రసూల్, ఉపాధ్యక్షులు డిఎంసి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగ రావు, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ గారు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం



హైదరాబాద్, మే 01 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరూ సీనియర్ జర్నలిస్టులైన గొరిగే రమేష్, జూలూరి రమేష్ లను సన్మానిస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. మే 3న బర్కత్పురలోని జస్టిస్ వామన్ రావు నివాసంలో ఈ సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్లకు మతిభ్రమించింది... దేశానికి ఆదర్శంగా సిద్దిపేటను తీర్చిదిద్దాం



సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మే 1 సిద్దిపేట జిల్లా కేంద్రంలో అభివృద్ధిలో ముందంజ ఉంచిన రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి చూసి కూడా విడ్డూరంగా ఉంది అని

-మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి

- మున్సిపల్ లో అవినీతి జరిగినట్టు నిరూపిస్తే చైర్మన్ పదవి నుంచి తప్పుకోడానికి సిద్ధం

- మున్సిపల్ కు నిధులు విడుదల చేయకపోతే ప్రభుత్వంపై పోరాటానికి మీరు సిద్ధమా?

- సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ సవాల్సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. గురువారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాల అధికారులు ఇక్కడ అభివృద్ధి చూసి ప్రశంసించారని గుర్తు చేశారు.

మున్సిపల్ లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదమన్నారు. అవినీతి జరిగినట్టు నిరూపిస్తే మా పార్టీ చైర్మన్ పదవి తప్పుకోవడానికైనా సిద్ధమన్నారు.

మున్సిపల్ కు నిధులు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా కాంగ్రెస్ కౌన్సిలర్లు మీ ప్రభుత్వంపై పోరాటం చేసి, నిధులు తెచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల పట్టణంలోని ఏడో వార్డులో స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ తో కలిసి చైర్మన్, వైస్ చైర్మన్లు అభివృద్ధి పనులను ప్రారంభించారన్నారని అన్నారు. 2నిన్న మున్సిపల్ కార్యాలయంలో 5గంటలకు జరిగిన రివ్యూ మీటింగ్ కు మాత్రమే మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారన్నారు. సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఎజెండాతో మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటలకు పూర్తయిందని చెప్పారు.

మున్సిపల్ ఎజెండా అంశాలు ప్రజా అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సిద్ధం చేశామన్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారులు తప్పులు చేస్తే ఉన్నతాధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడడం వారి విజ్ఞతకేవదిలేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలను ఎప్పుడు అగౌరవ పరచరని చెప్పారు. ఈకార్యక్రమంలోకౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, కెమ్మసారం ప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, మోయిజ్, నాగరాజు రెడ్డి సాయి కుమార్, తాడూరి సాయి ఈశ్వర్, బ్రహ్మం, వినోద్ గౌడ్, నాగరాజు, రాజులు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే దినోత్సవ వేదికలు

ముధోల్:01మే( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ వద్ద అంత ర్జాతీయ మే డే దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపు కున్నారు. ముందుగా బస్టాండ్ ఆవరణ లో సిపిఎం ఎర్రజెండా ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం లింగ న్న ఎగరవేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మే డే చారిత్రాత్మక చైతన్య దినమ ని చికాగోలో ఉన్న కొంతమంది ప్రాణ త్యాగం చేసి ప్రపంచంలో ని కార్మిక వర్గాలకు కొత్త వెలు గును ప్రసాదించిన రోజన్నారు. శ్రమకు తగ్గిన పండుగ కార్మిక దినోత్సవం అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు హన్మండ్లు,రవి, సాయినాథ్, సాయి తో పాటు తదితరులున్నారు ఈ సందర్భంగా

## కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 01: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు.. శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ‘ మేడే ‘ అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి. వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులో పత్తి విత్తనాలు

## -జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో వానాకాలానికి సంబంధించిన పత్తి విత్తనాల లభ్యత గురించి కంపెనీల వారిగా డిస్ట్రిబ్యూటర్ల వారిగా అడిగి తెలుసుకుని, వ్యవసాయ శాఖకు విత్తనాల లభ్యత గురించి క్రమం తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. రానున్న వానాకాలానికి పత్తి విత్తనాల లభ్యత విరివిగా ఉందని, ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా కంపెనీల నుండి విత్తన సరఫరా ప్రణాళికను సిద్దం చేయించి రోజువారి విత్తన లభ్యతను వ్యవసాయశాఖ ద్వార ప్రజలకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ పోలీసు శాఖ సిబ్బంది తమతమ మండల పరిధిలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు వానాకాలంలో విత్తన లభ్యతా నఖిలీ విత్తనాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా మండలంలోని ట్రాన్స్పోర్ట్ ఏజన్సీలు,న్ణా బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విరివిగా తనిఖీ చేసి ఏదైనా విత్తనాలు బిల్లులు లేకుండా రవాణా చేసినచో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది.

ముఖ్యంగా, వ్యవసాయ అధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా షెడ్యూల్ తయారుచేసి రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల పైన నఖిలీ విత్తనాలను గుర్తించడంలో అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా గత సంవత్సరం మాదిరిగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులను గోదాములలో పఠిష్ట నిఘా ఏర్పరచి ఎలాంటి బ్లాక్ మార్కెట్కు పత్తి విత్తనాలు తరలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.

మన జిల్లాలో ఈ సంవత్సరం 4,40,000 ఎకరాలలో పత్తి పండించవచ్చుని అంచనా వేయడం జరిగింది. ఇందుకు గాను 11,00,000 విత్తన ప్యాకెట్లు వివిధ కంపెనీల హైబ్రిడ్లు అవసరం కాగా, కంపెనీలు 21,60,000 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుంది కనుక ఈ సంవత్సరం పత్తి విత్తనాలు విరివిగా అందుబాటులో ఉంటాయి. వ్యవసాయశాఖ ఇట్టి విషయాన్ని రైతుల్లో తెలియజేయాలని తెలపడం జరిగింది.

ఈ సమావేశంలో,అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని ఛబ్రా, ఆర్డీఓ వినోద్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి, డీఎస్పీ ఐబి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధరస్వామి, జిల్లాలోని %ూణూ%లు, తహసిల్దార్ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు . ఎ

# పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య...

### కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 01: జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా కేపీహెచ్బి కాలనీ 9 వ ఫేస్ నుండి ఫోరమ్ సర్కిల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సూర్య ఉదయం తెలుగు దినపత్రిక ఎడిటర్ బాషా, సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో కేపీహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, ఎస్ ఎస్ ప్రాపర్టీస్ డైరెక్టర్ తాజుద్దీన్, స్థానిక విలేకరుల తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం హెయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళు లు అర్పించాడం జరిగింది. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదని, వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని తెలియచేసారు.

అనంతరం తాజుద్దీన్ మాట్లాడుతూ దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని అని అన్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

అనంతరం జేఎన్టీయూ హెచ్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తునామాని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి నిర్ణయమైన మేమంతా కట్టుబడి ఉంటామని అన్నారు. మరో సారి ఇలాంటివి పునరావృతం కాకుండా పాకిస్థాన్ ఉగ్రవాదులకు సరైన బుద్ధి చెప్పాలని వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒకవేల యుద్ధమే ప్రకటించిన విద్యార్థి నాయకులం అందరం కూడా భారతీయులుగా యుద్ధంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు జీ ఎల్ ఎన్ రెడ్డి, ఆర్ కే చౌదరి, శ్రీకాంత్, విలేకరులు కిరణ్, క్రాంతి కుమార్, దుర్గ ప్రసాద్, మహేందర్, రమేష్ యాదవ్, కోటేష్, పలు హాస్టల్ లోని యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు....

ఎడపల్లి,మే 1: (విజన్ ఆంధ్ర) : మేడే 139వ సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో గురువారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనం గా మేడే దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎడపల్లి గ్రామంలోని గైనిమీది కాలనీలో ప్రజా పం థా నాయకులు గుమ్ముల గంగాధర్ కార్మిక జెండా ను ఎగురవేశారు.అలాగే పోచారం గ్రామంలో కాశ రవి కార్మిక జెండాను ఎగరవేశారు.జమలం గ్రామం లో శ్రీపతి మల్లేష్ జెండాను ఎగరవేశారు.అంబం (వై)గ్రామంలో సుదర్శన్ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ , అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం వేలాది మంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను అక్కడి ప్రభుత్వం పరిష్కరించకుండ కార్మికులపై కాల్పు లు జరిపి వారి ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంత అణచివేసిన ఉవ్వెత్తున కార్మిక పోరాటాలు ఇంకా ఉధృతం అయినాయని గుర్తు చేశారు.కార్మిక పోరాటాలకు తలొగ్గిన ప్రభుత్వం 8 గంటల పని దినంతో పాటు,ఇతర సంక్షేమ పథకాలను అమలు చేశారని



తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు గుమ్ము ల గంగాధర్,ప్రజాపంథా నాయకులు కాశా రవి, శ్రీపతి మల్లేష్,సుదర్శన్,కొండ్ర లక్ష్మణ్,తోట నారా యణ, వి.కిరణ్ ,కె.హనుమాండ్లు, గోని చిన్న గంగా రం,గైని లక్ష్మయ్య,వెంకటేష్, కార్మికులు గ్రామ పం చాయతీ కార్మికులు,భవన కార్మికులు తదితర కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేశారు.

# ఘనంగా ది ట్రేల్లిస్ స్కూల్ వార్షికోత్సవం

అనంతపురం విద్య మే1 (విజన్ ఆంధ్ర): నగరంలోని బళ్లారి రహదారిలో ఉన్న ది ట్రేల్లిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా అతిథులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది నడుమ గురువారం అంగరంగ వైభవంగా యాజమాన్యం కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్రో శాస్త్రవేత్త నీలేష్ దేశాయ్ హాజరయ్యారు. సందర్భంగా దేశాయ్ టెలిస్ పాఠశాలలో కొన్ని ఇస్రో కి సంబంధించిన పరికరాలు ఉన్న గదులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ టెలిస్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ ఈ పాఠశాల నిర్వహిస్తున్న విద్యార్థులకు కూడిన విద్యను అందించడం చాలా ఆనందదాయకమని విద్యార్థులు ఈ ఇస్రోకు సంబంధించిన పరికరాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశోధనలు చేసి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ది ట్రెల్లిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఫౌండర్ మరియు చైర్మన్ శ్రీకాంత్ వద్ద మాట్లాడుతూ తమ మనవిని అంగీకరించి తమ పాఠశాలకు దేశాయి రావడం చాలా ఆనందదాయకమని విద్యార్థులు ఇస్రో పట్ల శ్రద్ధతో వహించి ప్రతి పరికరాన్ని పరిశీలించి విద్యార్థులు కూడా దేశానికి సేవ చేసే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలనే దేశాయ్ తపన తప్పకుండా సమ పాఠశాల విద్యార్థులు నెరవేరుస్తారని శ్రీకాంత్ ఇస్రో శాస్త్రవేత్త దేశాయికి హామీ ఇచ్చారు. అదేవిధంగా ది టెలిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు స్కూల్ వార్షికోత్సవ సందర్భంగా రకరకాల వేష





ధారలతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి ప్రతి ఒక్కరిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ పెల్లి స్కూల్ ఆధ్వర్యంలో యాజమాన్యం పెద్ద ఎత్తున విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ది టెలిస్ స్కూల్ డైరెక్టర్ అనిల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున ఈ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నల్ల చెరువుపట్టా భూముల్లో మట్టితోవకాలను నిలిపివేయాలి

## హైడ్రాకు రాష్ట్ర హైకోర్టు ఆదేశం.

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 01: నల్ల చెరువు ఎఫ్ టి ఎల్ ప రిధి లోని భూమిపై యాజమాన్య హక్కులు కలిగిన పట్టాదారులకు నష్టపరి హారం చెల్లించకుండా చేపడుతున్న పనులను నిలిపివేయాలని హైడ్రాకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కూకట్ పల్లి గ్రామ సర్వేనెంబరు 27 నుంచి 80 వరకు పట్టా భూములు ఉ న్నాయి. 7.38 ఎక రాలు ప్రభుత్వ భూమి కాగా మిగతాది పట్టా భూముల్లో నల్ల చెరువు ఎఫ్ టి ఎల్ విస్తరించి ఉంది. చెరువు చుట్టుపక్కల ఉన్న 22 ఎకరాల పట్టాభూ మి అనాదిగా పూర్తి యాజమాన్యపు (వ్యవసాయ పట్టా) హక్కులతో రైతులు వ్యవసాయం, అనుబంధ పాడి, కూరగాయాలు సాగు చేసుకుంటూ భూ ములను జీవనోపాధిగా మార్చుకున్నారు. అర్బనైజేషన్లో భాగం గా కూ కట్ పల్లె ప్రాంతం కాంక్రీట్ జింగిల గామారడంతో వ్యవసాయం కను మరుగైనా పాడి కోసం గెదెలు, ఆవుల షెడ్లు, పాకలు వేసుకుని భూమిని కాపాడుకుంటు వస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల నల్ల చెరువును అభివృద్ధి చేయడానికి హైడ్రా అధికారులు శ్రీకారం చుట్టారు. ఎఫ్ టి ఎల్ పరిధిని శాస్త్రీయబద్ధంగా నిర్ధారించడంతోపాటు భూములకు చట్టబద్ధంగా నష్టపరిహారం అందించాలని పలుమార్లు హైడ్రా ధికారులను కలిసి విన్నవించారు. అయినా పట్టించుకోకుండా పట్టా భూముల్లో గత కొద్ది రోజులుగా హైడ్రా అధికారులు మట్టి తీసే పనులు చేపడుతున్నారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం పట్టా భూములు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్నా నష్టపరిహారం చెల్లించాల్సిందే నన్న స్పష్టమైన విధానం ఉన్న అందుకు విరుద్ధంగా హైడ్రా వ్యవహరిస్తుండటంతో హైదరాబాదిత పట్టాదారులు రాష్ట్ర అత్యన్న త న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ అంశంపై పూర్తి విచారణ జరిపిన రాష్ట్ర హై కోర్టు పట్టాదారుల భూముల్లో చేపడుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేయాలని, నాట్ టూ ఇంటర్ ఫియర్ అని హైడ్రాను ఆదేశిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

లిహైకోర్టు ఆదేశించినా కొనసాగుతున్న పనులు

పట్టాభూముల్లో చెరువు పూడిక తీత పేరుతో హైడ్రా చేపడుతున్న తవ్వకా లను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా అధికారులు అవేమి పట్టించుకోకుండా పోలీసుల పహార మధ్య పనులు చేస్తున్న పట్టా దారులు ఆరోపించారు. హైడ్రా అధికారులకు హై కోర్టు ఉత్తర్వుల కాపీ ని అందజేయం జరిగిందని కాని పట్టించుకోకుండా తమ భూముల్లో పనులు చేపడుతున్నారని వాపోయారు. పనులను నిలిపివేసి తమకు పరిహారం ఏ రూపంలో ఇస్తారో స్పష్టంచేసిన తరువాత అభివృద్ధి పనులు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదని వారు స్పష్టం చేశారు. కోర్టు ఆదే శాలను ధిక్కరించి పనులను ఇలాగే కొనసాగిస్తే మరోసారి హైకోర్టును ఆశ్రయించాల్సి ఉంటుందని పట్టాదారులు హెచ్చరించారు.